నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ సంవత్సరం
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,24 అక్టోబర్ 2024
8 పేజీలు

# వరద బాధితుల సమస్యలపై రాస్తారోకో

**- నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు,ఇతర వాహనాలు**



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** పెద్దవాగు ప్రాజెక్టు వరద బాధితులసమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం సీపీఐ మాసలైన్ ప్రజాపంథా పార్టీ ఆద్వర్యంలో అల్లూరి నగర్ గ్రామంలో 3గంటలకు పైగా రాస్తారోకో నిర్వహించారు.ఇటీవల పెద్దవాగు ప్రాజెక్టుకు గండ్లు పడటం వలన గ్రామాలు కొట్టుకు పోవడమే కాకుండా,పంట భూములలో ఇసుక మేటలు చేరి వ్యవసాయానికి పనికి రాకుండా పోయాయని ఇసుక మేటలు వేసిన భూములకు 50 వేల తక్షణ సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు. నూతన గృహాలు నిర్మించి,వరదలకు దెబ్బతిన్న గృహాలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

- తరువాయి 2లో..

## అభివృద్ధి - సంక్షేమంతో పాటు

# నెంబరు వన్‌గా ఏలూరు జిల్లా



**- బిఎస్ఎన్ఎల్,రైల్వేశాఖ అధికారుల గైర్హాజరుపై ఎంపి అగ్రహం**
**- దిశ సమావేశంలో పలుశాఖలను సమీక్షించిన పుట్టా మహేష్**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** అభివృద్ధి, సంక్షేమంతోపాటు అన్ని రంగాల్లోను ఏలూరు జిల్లాను అగ్రగామిగా నిలపాలని ఏలూరు పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటీ చైర్మన్ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. దిశ కమిటీ చైర్మన్ హెూదాలో ఎంపి పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వ పథకాలు,రాష్ట్ర వాటాతో అమలుచేస్తున్న పలు కేంద్ర ప్రభుత్వ పథకాలపై జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వితో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం, స్వచ్ఛభారత్, ప్రధానమంత్రి సడక్ యోజన,జలజీవన్ మిషన్,జాతీయ ఆరోగ్య మిషన్, విద్యా, వ్యవసాయం, పిఎంఇజిపిపి, అమృత్,పిఎం విశ్వకర్మయోజన, ప్రధానమంత్రి సురక్ష యోజన, జాతీయ రహదారులు, బిఎస్ఎన్ఎల్, రైల్వే, పశుసంవర్ధకశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి తదితర అంశాలపై ఆయన సమీక్షించారు .ఈసందర్భంగా ఎంపి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోది, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఆశయాలు,లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రగతిపథంలో జిల్లాను ముందుంచాలన్నారు.బిఎస్ఎన్ఎల్, రైల్వేశాఖపై చర్చ జరగ్గా సంబంధిత ఉన్నతస్థాయి అధికారులు రాకపోవడంపట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే సమావేశంలో ఇటువంటి పరిణామాలు ఎదురైతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏలూరు నగరంతోపాటు సమీప దెందులూరు నియోజకవర్గాన్ని

- తరువాయి 2లో..



## వైసీపీని వీడి బిజెపిలో చేరిన

# ఎంపీపీ అడవి కృష్ణ

**- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా.కామినేని**

**కైకలూరు,మేజర్‌న్యూస్:** కైకలూరు ఎంపీపీ అడవి కృష్ణ వైసిపి పార్టీకి గుడ్‌బైచెప్పి బిజెపిలో చేరారు.బుధవారం కైకలూరు ట్రావెలర్స్ బంగ్లానందు ఎమ్మెల్యే డాక్టర్ కామినేనిశ్రీనివాస్ సమక్షంలో కమలం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలి ఎంపీపీ బిజెపిలో చేరిన వ్యక్తి అడవి కృష్ణ అని ప్రశంసించారు.ఎంపీపీ కృష్ణకు ఎమ్మెల్యే కామినేని బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వైసీపీని వీడి బిజెపిలోకి రావడం సొంత ఇంటికి తిరిగి వచ్చినంత ఆనందంగా ఉందని అడవి కృష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కష్టపడి పనిచేసే పార్టీని మరింత బలోపేతం చేసే అందుకే కృషి చేస్తానని హామీ ఇచ్చారు.




**'సూర్య' వార్తకు స్పందన**

## చెట్లు అడ్డు తొలగించారు

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:**ప్రధాన రహదారి మార్గమధ్యలో అడ్డంగాఉన్న చెట్టు కొమ్మలను తొలగించారు.అడ్డంగాఉన్న అడ్డు తొలగించట్లేదు అనేవార్త

- తరువాయి 2లో..



## ప్రభుత్వ వైద్యులు ప్రజలకు

# చేరువుగా ఉండాలి

**నాణ్యమైన సేవలను అందించాలి : జిల్లా కలెక్టర్**



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పెనుగొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి,పేషెంట్లు ఉండే వార్డులను,ల్యాబ్ టెస్టులు ఎక్సరే టెస్టులు, బ్లడ్ స్టోరేజ్ యూనిట్, మందులును,రిజిస్టర్లను పరిశీలించారు. ల్యాబ్ టెస్ట్ లు,ఎక్సరే టెస్ట్‌లు రోజుకు ఎన్ని జరుగుతున్నాయి అని ఆరా తీశారు. షుగర్‌కి ,బీపీకి సంబంధించిన మందులను పేషెంట్లకు ఎలా ఇస్తున్నారు ఆరా తీశారు. ఈసందర్భంగా రోగులతో మాట్లాడుతూ మీకు వైద్యసదుపాయాలు ఎలా అందుతున్నాయి ,డాక్టర్లు బాగా చూస్తున్నారా, మీకు ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని ఆరా తీశారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలపాలని సూచించారు.ప్రతిరోజుపేషెంట్లు ఎంతమంది వస్తున్నారు, డిశ్చార్జి ఎంతమంది అవుతున్నారు. కాన్పుల కోసం వచ్చేవారికి ఎలాంటి సదుపాయాలు కల్పిస్తున్నారు, గర్భిణీ స్త్రీలు ఎంత మంది ఉన్నారు, ప్రసవాలు గురించి ఆరాతీశారు. ఆసుపత్రి నందు ప్రసవాలను పెంచాలని వైద్యాధికారిని ఆదేశించారు.

- తరువాయి 2లో..



## మంత్రి దృష్టికి విద్యుత్ సమస్యలు తెచ్చిన ఎమ్మెల్యే నాయకర్

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జ్ గొట్టిపాటి రవికుమార్ ని మంగళగిరిలో బుధవారం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజవర్గంలోని పలువిద్యుత్ సమస్యలను ఆయనదృష్టి తీసుకువెళ్లారు. నరసాపురం నియోజవర్గాన్ని సందర్శించాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు.

# హెూటళ్లలో బాలలను కార్మికులుగా పెట్టుకోవద్దు

**- డిసెంబర్ 14న జాతియ లోక్ అదాలత్**




**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ నాగేశ్వరరావు డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కె. సూర్య చక్రవేణి,ఎ.యల్.యస్ కోఆర్డినేటర్ రాధాకృష్ణ ఏలూరులోని హెూటల్ యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఉద్యోగస్తులకు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

హెూటల్స్ నందు కానీ మాల్స్ నందు కానీ దుకాణాల నందు కానీ 18 సంవత్సరాల లోపు బాలలను పనిలో చేర్చుకోరాదని చేర్చుకోరాదని, బాలలను కార్మికులుగా చేర్చుకున్న దుకాణాలు లేదా షాపుల లైసెన్సు రద్దు చేయడమే కాక చట్టపకారం శిక్షించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. కనుక యజమానులే కాక సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా దీని పైన దృష్టి సారించాలని ఎవరైనా బాల కార్మిక వస్తున్న ప్రోత్సహించిన 1098 కానీ 15100 కానీ సమాచారం అందించవలసిందిగా తెలియజేశారు. డిసెంబర్ 14వ తేదీన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారని ఈ జాతీయ లోక్ ఆదాలత్ నందు రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు,సివిల్ కేసులు, కుటుంబ వివాదాల కేసులను బ్యాంకు కేసులను పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీస్, పోలీస్ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.

# వెంకటాపురం పంచాయతీలో గోదావరి జలాలను అందించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** మాదేపల్లి మొండిలా కాలనీ నందు గనిగంటి కోటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం ఏలూరు 1 టౌన్, సిపిఎం శాఖా మహాసభ జరిగింది. ఈ సభలో పార్టీ ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ మాట్లాడుతూ వెంకటాపురం పంచాయతీని, కార్పొరేషన్‌లో విలీనం చేస్తున్నప్పుడు పంచాయతీ ప్రజానీకానికి మున్సిపాలిటీలో పంపిణీ చేస్తున్న గోదావరి జలాలనే త్రాగునీరుగా అందిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వెంకటాపురం పంచాయతీ పరిధిలో ఇటు మాదేపల్లి ఇందిరమ్మ కాలనీ, మొండి లా కాలనీ మొదలుకొని అటు మినీ బైపాస్‌లో గ్రీన్ సిటీ వరకు 22 కాలనీలు ఉన్నాయని అన్నారు. ఏలూరు వన్ టౌన్ ప్రాంతాన్ని మొత్తం ఆనుకున్న గ్రామం వెంకటాపురం పంచాయతీ అని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రజలకు శుద్ధ నీరు వస్తుందని అన్నారు.

శుద్ధ నీరు వాడకం వల్ల ఇళ్లల్లో వంట పాత్రల సైతం పాడైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వెంటనే గోదావరి జలాలు వెంకటాపురం పంచాయతీ ప్రాంతంలో సరఫరా అయ్యే విధంగా కార్పొరేషన్ పాలకవర్గం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సభలో వెంకటాపురం పంచాయతీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. పందులు,దోమల బెడదని అరికట్టాలని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి తాడిపూడి రాజు,లద్ధనా సత్యనారాయణ తదితరులు మాట్లాడారు.

# ఎల్‌బి చర్ల,చామకూరి పాలెంలలో పొలం పిలుస్తోంది



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని ఎల్బీ చెర్ల, చామకూరి పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ అనిల్ కుమారి పాల్గొనిమాట్లాడుతు వరిలో సస్య రక్షణ యజమాన్యంపై రైతులకు సలహాలు సూచనలపై అవగాహన కల్పించారు .రైతులకు మేలు చేసే మిత్ర పురుగులు అయిన అక్షింతల పురుగు,తూనిగా,సాలీడు మిడతలు వంటివీ పంట కు హాని కలిగించె శత్రు పురుగులను ఆహారంగా తీసుకొని రైతులకు ఎంతగానో మేలు చేస్తాయిఅన్నారు.రైతులు ఎక్కువగా పురుగు మందులు వాడటం వల్ల మేలు చేసే మిత్ర పురుగులు చనిపోవడం వల్ల పంటకు హాని కలిగె శత్రు పురుగులు బెడద ఎక్కువ అవ్వి పంటకు హాని కలుగుతుందికాబట్టి రైతులు పురుగులు తెగుళ్లను బట్టి మాత్రమే సస్య రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమములో వి ఏ ఏ సాయిదుర్గ, ఏ హెచ్ ఏ చందు కుమార్ , విఫ్ఏ రాజుతో పాటు పలువురు రైతుల పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై ప్రజలకు అవగాహన : ఎస్ఐ శుభ శేఖర్

**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** సైబర్ నేరాలు, పోక్సో యాక్ట్, మాదకద్రవ్యాల వాడకం వలన కలుగు దుష్పరిణామలపై ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ ప్రజలకు,సోషల్ మీడియా ఫ్రాడ్ లు,క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధి ఈదురగూడెం గ్రామంలో బుధవారం ఎస్ఐ ప్రజలతో మాట్లాడుతూ సైబర్ నేరాలు,మహిళల,మైనర్ బాలికల చట్టాలను గురించి,మాదక ద్రవ్యాలను వినియోగించిన, కలిగివున్న, విక్రయించిన, రవాణా చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫేస్బుక్,ట్విట్టర్ వంటి సోషల్ నెట్వర్క్ ను, జీ మెయిల్ను అవసరం మేరకు వాడాలని, ఫొటోలు, వ్యక్తిగత సమాచారం పోస్ట్ చేయవద్దని,ఇంటర్నెట్ సమాచార సేకరణకు మాత్రమే ఉపయోగించుకోవాలని అన్నారు. సోషల్ మీడియా మధ్యమలలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోకూడదని,సోషల్ మీడియా మాధ్యమాలలో వచ్చి లింకులను గాని,మెసేజ్ లను గాని,యాప్ను గాని తెలియని వారు పంపించినటువంటివి ఓపెన్ చేస్తే మీ గోప్యమైనటువంటి సమాచారం,బ్యాంక్ అధికారులు ఇవన్నీ లేదా ఇతర అధికారులు మని చెప్పి, మీ ఓ.టీ.పీని అడిగిన మీరు అధికారులు వివరాలను తెలుసుకున్న తర్వాత మాత్రమే తెలియచేయాలని పేర్కొన్నారు. ఓటీపీ చెప్పిన వెంటనే మీ బ్యాంకులో ఉన్న అమౌంట్‌లు సైబర్ నేరగాళ్లు దొంగిలిస్తారని,మీ



చుట్టూ ప్రక్కల జరిగే అన్యాయలను గురించి లేదా అసాంఘిక కార్యకలాపాలను గురించి దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు గాని లేదా డయల్ 112 తెలియజేసిన యెడల సమాచారం అందించిన వారి వివరాలను గోప్యముగా ఉంచుతామని ప్రజలకు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సమస్యలపై రాస్తారోకో

మొదటిపేజి తరువాయి

కొట్టుకుపోయిన పశువులకు సైతం నష్ట పరిహారం చెల్లించి వరదలు గ్రామాలపైకి రాకుండా కరకట్ట నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అలాగేప్రత్యేకనిధులు కేటాయించి తాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు,కరెంట్‌వంటిసమస్యలు తీర్చాలని కోరారు. రాస్తారోకో వలన ఆర్టీసీ బస్సు,ఇతర వాహనాలు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి.తహసీల్దార్ డివి సత్య నారాయణ జిల్లా కలెక్టర్ దృష్టికి విషయం తీసుకువెళ్లి సాధ్యమైనంత మేరకు సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ కార్యదర్శి యస్కె గౌస్,సిరికొండ రామారావు ,మండల కార్యదర్శి సోయం చంద్రావు, మేడేపల్లి సర్పంచ్ కట్టం రాంబాబు,ఎంపిటిసి తుర్రం తమ్మయ్య పాల్గొన్నారు.

# అభివృద్ధి - సంక్షేమంతో పాటు నెంబరు వన్‌గా ఏలూరు జిల్లా

మొదటిపేజి తరువాయి

ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు పూర్తి సహకారాన్ని అందిస్తామన్నారు. ఏలూరు రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.నూజివీడు రైల్వేస్టేషన్లో ప్రయాణికుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులు, వాటికి రాష్ట్ర నిధులు జోడించి అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో జిల్లాను మరింత ప్రగతి సాధించేలా చర్యలు తీసుకున్నామన్నారు. సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పర్యావరణంపై ప్లాస్టిక్ కాలుష్యం ఎంతో ప్రభావం చూపిస్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకం అమల్లో భాగంగా ఫిజకల్ ఆడిట్ నిరంతరం నిర్వహిం చాలని విద్యాశాఖాధికారులకు సూచించారు. సమావేశంలో సమావేశంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావుతో పాటు పలువురు ఎంపిపిలు, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# చెట్లు అడ్డు తొలగించారు

మొదటిపేజి తరువాయి

ఇటీవలే సూర్య దినపత్రికలో ప్రచురితమైన విషయం పాఠకులకు విధేయతమే. ఈవార్తకు స్పందించిన అధికారులు కొమ్మలను తొల గించారు. బుట్టాయిగూడెం నుండి జంగారెడ్డి గూడెం వెళ్ళే ప్రధాన రహదారి మర్లగూడెం సమీపంలో చెట్టుకొమ్మలు రోడ్డుమీద పడి అడ్డంగా ఉండటం ప్రయాణికుల మొహాలకు తగులుతుండడంతో ఆవార్త సూర్య దినపత్రికలో వచ్చింది. ఈ వార్తకు స్పందించిన అధి కారులు చెట్టు కొమ్మలను తొలగించడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ సూర్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ వైద్యులు ప్రజలకు చేరువుగా ఉండాలి

మొదటిపేజి తరువాయి

ఫోటో తెరఫీ బాక్సుల్లో పెట్టే పిల్లలను వార్డుల్లో కాకుండా ప్రత్యేకంగా అందరిని ఒక రూములో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్యులు 24 గంటలు పేషెంట్లకు చేరువుగా అందుబాటులో ఉండాలన్నారు. పేద ప్రజలకు వైద్యం అందించుటలో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. ఈ పర్యటన సందర్భంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా.చంద్ర సవేరి, తాహసిల్దార్ జి.అనిత కుమారి, సిబ్బంది,తదితరులు ఉన్నారు.

# దానవారిగూడెంలో రీ సర్వే గ్రామసభ నిర్వహణ



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** మండలంలోని వంకవారి గూడెం సచివాలయం వద్ద రీ సర్వే గ్రామ సభ బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ కుంజా పార్వతీ అధ్యక్షత వహించగా రెవిన్యూ శాఖ రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ కె రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని దానవారిగూడెం, వంకవారి గూడెం గ్రామాలలో రీ సర్వేలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గిరిజనుల భూమిలో గిరిజనేతరులు ఆన్ లైన్‌లో ఉన్నారని కుంజ రాధాకుమారి మరో 15 మంది కలిసి వినతిపత్రం అందించారని ఆయన తెలిపారు. వంక వారి గూడెం గ్రామంలోని పుంత రోడ్డుకు సంబంధించిన భూమికి ఉన్నా రికార్డును కూడా పరిశీలించాలని అర్జీ వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వంకవారి గూడెం విఆర్ఓ. భోగి రాజు, కామయ్యపాలెం విఆర్ఓ ఎస్.కె.లాల్ పాషా, గ్రామ సర్వే కె.వీరాస్వామి ,సచివాలయ పంచాయతీ సర్వే రామ సీత, మండల ఎండోమెంట్ ఆఫీసర్ మోహన్ వంశీ,కుంజ చిన్నరాముడు,తెల్లం దుర్గారావు ,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభాస్ పుట్టినరోజు పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: ప్రభాస్ జన్మదినోత్సవం సందర్భంగా అభిమానుల చేసే సేవలు అభినందనీయమని జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ పేర్కొన్నారు. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదినోత్సవ సందర్భంగా బుధవారం ప్రభాస్ అభిమాన సంఘ నాయకులు నీలిపాల దినేష్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్లో పేదలకు అన్నదాన కార్యక్రమం ప్రభాస్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి ఆసుపత్రిలో రోగులకు అవసరమైన ఫ్యాన్లను వైద్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ అభిమానులు పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం మెరుగుకు చర్యలు : కమిషనర్



నరసాపురం,మేజర్ న్యూస్: పట్టణంలోని పారిశుధ్యన్ని మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ యం అంజయ్య అన్నారు. వార్డులలో సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో అన్నివార్డులలో మురికి నీరు నిల్వ లేకుండా డ్రైయినేజీలలో సీడ్ ని తొలగిస్తున్నామన్నారు. వార్డుల్లో పేరుకుపోయిన చెత్త చెదారాలను జిసిపి ద్వారా తీస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరి ఇంస్పెక్టర్. ప్రసాద్.కిశోర్.సచివాలయ సిబంది తదితరులు పాల్గొన్నారు.

# 30 వరకు బిజెపి సభ్యత్వ నమోదు



పాలకొల్లు,మేజర్ న్యూస్: స్థానిక సరస్వతి శిశు మందిర్లో భారతీయ జనతా పార్టీ పాలకొల్లు పట్టణ అధ్యక్షులు జక్కంపూడి కుమార్ అధ్యక్షతన సభ్యత నమోదు కార్యక్రమం జరిగింది. ఈ నెత ె30వ తేదీకు వరకు గడువు ఉంది,గనక సభ్యత నమోదు ఈ 5 రోజులు విత్రుతంగా చేయాలని కోరారు.

సుమారు 63 మందితో క్రియాశీల సభ్యులుగా అర్హులైనరు ఉన్నారని,అందరి సమిష్ఠ కృషి వల్ల సుమారు 9 వేల పైచిలుకు సభ్యత నమోదైనవని తెలిపారు, క్రియాశీల సభ్యులు మామిడి శివయ్య హాజరయ్యారు, కొల్లి కొండ ప్రసాద్,కొణిజేటి గుప్తా ,ఉన్నమట్ల కబడ్డి ,అడ్డాల తులసీదాస్ ,మల్లవోలు సురేష్,బేతిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి,కరాటి లక్ష్మీనారాయణ, దుడే హరినాథ్,చెరుకూరి శ్రీనివాస్ బోడ కనకరాజు వినుకొండ దుర్గాప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ పోస్టుల నోటిఫికేషన్ రద్దు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ కోర్టలలో స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ అఫ్ సెకండ్ క్లాస్ పోస్టుల భర్తీ కోసం జారీ చేసిన నోటిఫికేషన్‌లను హై కోర్ట్ వారి ఉత్తరువుల ననుసరించి రద్దు చేసినట్లు జిల్లా జడ్జ్ సి.పురుషోత్తం కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఫెన్ సింగ్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం



**కైకలూరు,మేజర్‌న్యూస్:** కృష్ణ యూనివర్సిటీ పెన్ సింగ్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలు ప్రారంభం.. స్థానిక వై.వి.ఎన్.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో కృష్ణ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ మేట్, మెన్,ఉమెన్ పెన్ సింగ్ టోర్నమెంటును కైకలూరు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి పురాతనము అయిన ఈ క్రీడలను విద్యార్థిని, విద్యార్థులు అవలంబించి ఎక్కువమంది క్రీడాకారులు(50 మందికి పైగా) పాల్గొనడం అభినందనీయమని క్రీడా స్ఫూర్తితో విద్యార్థిని, విద్యార్థులు ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ క్రీడలకు సెలక్షన్ కమిటీ మెంబర్స్‌గా డాక్టర్ మణి ప్రసాద్ పి.డి. డిగ్రీ కాలేజీ మొవ్వ,గోపి పి.డి ఏ.ఎన్.ఆర్ కాలేజీ గుడివాడ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెన్ సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ కృష్ణమోహన్ క్రీడాకారులకు నియమ నిబంధనలు వివరించారు. కళాశాల పి.డి శివ నాగరాజు మాట్లాడుతూ ఇక్కడ సెలక్షన్ అయిన విద్యార్థులు నవంబర్ 6వ తేదీన జమ్మూ కాశ్మీర్లో జరిగే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ క్రీడాకారుల నుంచి విశేష స్పందన వచ్చిందని కళాశాల ఇంచార్జ్ డాక్టర్ ఎం.హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి.ఉదయ ప్రకాష్ ఆర్.జల బాబు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- న్యాయమూర్తి విజయదుర్గ**



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు డిసెంబర్ నెల 14వ తారీకున నర్సాపురంలోని అన్ని కోర్ట్ సముదాయాలలోజాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు నర్సా పురం 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి.విజయ దుర్గ పత్రికలకు తెలిపారు. ఆయా కోర్టులలో ఉన్న రాజీపడతగిన అన్ని క్రిమినల్ కేసులు,కుటుంబ తగాదాలు,సివిల్ భూ తగాదాలు,చెక్ బౌన్స్ కేసులు,మోటారు వాహన ప్రమాద నష్ట పరిహార కేసులు మొదలగునవి రాజీ చేసుకోవచ్చును. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనుటకు వారి వారి న్యాయవాదుల ద్వారా గాని, సంభందిత పోలీసు వారిని లేదా న్యాయ సేవాదికారా సంస్థ ను గానీ సంప్రదింగలరని తెలిపారు. బ్యాంక్,బి.ఎస్.ఎన్.ఎల్ కు సంభందించిన లావాదేవీలు ప్రి లిటిగేషన్ కేసుల క్రింద సెటిల్ చేసుకోవచ్చును. వర్చువల్‌గా కేసులు రాజీ చేసుకొనే వెసులుబాటును ఉన్నత న్యాయస్థానాలు కల్పించినట్లు న్యాయమూర్తి పి.విజయ దుర్గ పత్రికలకు తెలిపారు.

# కొవ్వాలిలో యువకుడి ఆత్మహత్య



**దెందులూరు,మేజర్‌న్యూస్:** దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో సాయి అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు అన్న సమాచారం.పూర్తి వివరాలు అందవలసి ఉంది.

# తీర ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలి

## - మంత్రిని కోరిన ఎమ్మెల్యే నాయకర్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** సముద్ర తీర ప్రాంతాన్ని పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ పర్యటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను శాసనసభ్యులు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కోరారు బుధవారం మంగళగిరిలోని ఆయన కార్యాలయంలో కలుసుకుని నరసాపురం అభివృద్ధికి సహకరించాలని కోరారు. కందుల దుర్గేష్ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే నాయకర్ తెలిపారు. ఈ సమావేశంలో తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి అన్న సమారాధన



**కైకలూరు,మేజర్ న్యూస్:** కైకలూరు గ్రామంలో వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో వేచేసి ఉన్న. శ్రీ కామాక్షి అమ్మవారు 38వ శరన్నవరాత్రులు మహోత్సవములు ముగించుకుని ఈరోజు అమ్మవారి అన్నసమారాధన పాల్గొన్న తెలుగు యువత అధ్యక్షులు పూల రామచంద్ర రావు (రాజి) ఆయన మాట్లాడుతూ అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవాలను అత్యంత వైభవపేతంగా నిర్వహించారని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ఆలయ చైర్మన్ టేకి వెంకట సత్యనారాయణ చేశారని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై కలగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ అధ్యక్షులు అను పోజు నాగేశ్వరరావు,అనుపోజు రామకృష్ణ, టేక్ వెంకట సత్యనారాయణ,పాండురంగ విటల్, విజయేంద్ర, విశ్వనాథ్, బ్రహ్మోజీశ్రీనివాస్,స్వర్ణకార సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# కవిటం జెడ్పి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పోడూరు మండలం కవిటం పీఎం శ్రీ పాఠశాలను (జిల్లా పరిషత్ పాఠశాల) బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, తరగతి గదులను పరిశీలించి మధ్యాహ్న భోజనం అందరూ చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. మంచి పోషకాహారంతో కలిగిన ఆహారం భుజించినప్పుడే ఉత్సాహంగా ఉండడంతో పాటు చదువుపై ఏకాగ్రత ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పాఠశాల నందు ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజనాన్ని తప్పకుండా స్వీకరించాలన్నారు. సాంకేతిక విద్య, వ్యవసాయ విద్యలపై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని, 10తరగతి అనంతరం ఏ ఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పాలిటెక్నిక్ విద్యను అభ్యసించడం ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం రుచిగా ఉంటుందా, భవిష్యత్తులో మీరు ఏం అవ్వాలనుకుంటున్నారు, ఉపాధ్యాయులు బాగా పాఠాలు చెబుతున్నారా తదితర ప్రశ్నలను అడగడం జరిగింది.

విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే దేహదారుఢ్యంతో పాటు చదువులో కూడా రాణించగలరని తెలిపారు. పర్యటన సందర్భంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఎంఈఓ జీవీ సూర్యనారాయణ, తాసిల్దార్ ఎస్.ఎం ఫాజిల్, తదితరులు ఉన్నారు.

# నరసాపురం,మొగల్తూర్లలో ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు




నర్సాపురం,మేజర్‌న్యూస్ : యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక కనకదుర్గ థియేటర్ లో, మొగల్తూరు సెంటర్‌లో ప్రభాస్ అభిమానుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. పట్టణ వీధుల గుండా అభిమానులు భారీబైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వేదిక వద్ద ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి అభిమానులకు అందజేశారు. ఈ సందర్భంగా మాధవ నాయుడు మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమను ప్రపంచ నలుమూలల వ్యాప్తి చేసిన నటుడు ప్రభాస్ అని అన్నారు. పెద్ద నాన్న రెబల్ స్టార్ కృష్ణంరాజు వారసుడిగా సినీ రంగ ప్రవేశం చేసిన అతి కొద్ది కాలంలోనే పాన్ ఇండియా నటుడిగా ఎదిగిన ఏకైక నటుడు ప్రభాస్ అని అన్నారు. కరోనా సమయంలో తన వంతు భారీ సాయం అందిస్తూ, ప్రకృతి విలయాలు సమయంలో ఆ ప్రాంత ప్రజలకు భారీ సాయంతో అండగా ఉంటూ, తనలోని మానవతా దృక్పథం చాటి చెప్పుకునే వ్యక్తి ప్రభాస్ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో చింతపల్లి రవి, లక్ష్మీపతి,గన్నవరపు శ్రీను,కశ్యప్,దీపక్,రావి నాని,కొండేటి శ్రీను,బస్వాని ఏడుకొండలు, కలిదిండి కుమార్ బాబు,దొంగ సత్యనారాయణ,కవురు నాగేశ్వరరావు, పొన్నాల నాగబాబు,బొక్క చక్రవర్తి,నడిపూడి కృష్ణ,రెడ్డిమ్ శ్రీను,పులపర్తి దత్తు, కొల్లాటి హరికృష్ణ,కొల్లాటి రాజు, తిరుమాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించండి

## : ఏవో గంగాధర్



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తే నాణ్యమైన పంటలతోపాటుదిగుబడి ఆశాజనకంగా ఉంటుందని వ్యవసాయశాఖ ఏవో గంగాధర్ సూచించారు. మండలంలోని దాట్లవారిగూడెం గ్రామంలో రైతు తెల్లం ముత్తమ్మ పొలంలో “పొలంపిలుస్తుంది’ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలలో వచ్చేతెగుళ్లనివారించేందుకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఉపయోగించాలనికోరారు. జీవామృతాన్ని పొలాల్లో పిచికారి చేయడం వల్ల నాణ్యమైన పంటతోపాటు అధిక దిగుబడిని ఇస్తుందని అన్నారు.

రైతులకు కావలసిన విత్తనాలు సబ్సిడీపై అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. నవీన్ మణిమాల, వెటర్నరీ డాక్టర్ లక్ష్మీప్రసన్న, వీహెచ్ఏ ప్రియాంక మాధురి,ఏహెచ్‌వి ఎం. ప్రియాంక, రైతులు కారంకుమార్‌స్వామి,కారం పాపారావు, చెల్లమ్మ, బుద్ధులు పుల్లయ్య, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రోన్ల వినియోగం ద్వారా వ్యవసాయ సస్యరక్షణకు చర్యలు

**– జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం,మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా తాడేపల్లి సీకే కన్వెన్షన్లో మంగళవారం ప్రారంభించిన డ్రోన్ సమ్మిట్ లో భాగంగా ఏర్పాటుచేసిన వివిధ రకాల డ్రోన్లను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సీకే కన్వెన్షన్ నందు పరిశీలించి, సాంకేతికంగా వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ సాగుకు డ్రోన్లను విరివిగా వాడేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 6 డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని వాటిపై ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలకు శిక్షణను అందించడం జరిగిందని తెలిపారు. మరిన్ని డ్రోన్లు జిల్లాలో అందుబాటులో ఉంచేందుకు ఎస్ హెచ్ జి మహిళలకు, వారి కుటుంబ సభ్యులకు శిక్షణను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ సాగులో డ్రోన్ల వినియోగంతో డబ్బు,సమయం, శ్రమ ఆదా అవుతుందని తెలిపారు. పంటలకు పట్టిన చీడలు,తెగుళ్ళి గుర్తించేందుకు,వాటిపై మాత్రమే క్రిమిసంహారక మందులు చల్లేందుకు డ్రోన్లను వినియోగించనున్నట్లు తెలిపారు. భూసార పరీక్షలో నిర్వహణ,



పంట దిగుబడి ముదింపు, చీడపీడల నియంత్రణ,భూ సర్వే సహా వ్యవసాయంలో వివిధ అవసరాల కోసం వీటిని వినియోగించవచ్చునని జిల్లా జాయింట్ కలెక్టర్ అన్నారు.

# రేషన్ షాపులు తనఖీ చేసిన ఆర్డిఓ



నర్సాపురం,మేజర్ న్యూస్ : రెవెన్యూ డివిజన్ అధికారి దాసిరాజు బుధవారం మండలంలో గల రేషన్ షాపులను తనిఖీ చేశారు. ఆయనతోపాటు సివిల్ సప్లై తాసిల్దార్ ఐటెం సత్యనారాయణ, వి ఆర్ ఓ వినోద్ ఉన్నారు. పేదలకు అందవలసిన నిత్యవసర వస్తువులు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయం పై కొప్పరు గ్రామానికి చెందిన రేషన్ షాప్ డీలరు కె.వి శ్రీనివాస్ షాప్ నెంబర్ 89 రేషన్ షాపును ఆర్డీవో పరిశీలించారు. షాపులో ఉండవలసిన సరుకులు అన్ని సక్రమంగా ఉన్నాయని తెలిపారు.

# ముంపు ఇళ్ల నష్టపరిహారం చెల్లించాలి

**– ఎంపీ పుట్టా మహేష్‌కు విజ్ఞప్తి**



**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు ముంపులో గల గృహాలకు నష్టపరిహారం చెల్లించాలని బుధవారం టీడీపీ మండల అధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో మండల కమిటీ నాయకులు కొమ్మన వేంకటేశ్వర రావు, ఎన్.శ్రీరాములు,కె.రాధ కృష్ణ,జాగర్లమూడి శ్రీకాంత్,చాపర్ల శ్రీనులతో కలిసి ఏలూరు కలక్టరేట్ కార్యాలయంలో యంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్, ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు లను కలిసి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ నిర్వహించిన యువ గళం పాదయాత్రలో 2019 సం.లో నమోదు అయిన ఇంటి విలువ నష్ట పరిహారాన్ని అధికారం చేపట్టాక చెల్లిస్తామని ప్రకటించడం జరిగిందని ఆ మేరకు నష్టపరిహారం పంపిణీ చేయాలని కోరారు. పెద్దవాగు ప్రాజెక్టు వరదలకు కమ్మరిగూడెం గ్రామంలో గృహాలు కొట్టుకు పోయాయని ఈ విషయం వరదల సమయంలో యంపీ ఆ గ్రామాన్ని పరిశీలించి వెళ్ళడం జరిగిందని గుర్తు చేశారు.పూర్తిగా ఇళ్ళు కొట్టుకు పోయిన బాధితులకు ముంపులేని ప్రాంతంలో నూతన గృహాలు నిర్మించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# తల్లిదండ్రుల సమక్షంలో యువకులకు పోలీసుల కౌన్సిలింగ్



చాట్రాయి,మేజర్ న్యూస్: డిఎస్పి ప్రసాద్ ఆదేశాలపై నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం చాట్రాయి ఎస్ఐ రామకృష్ణకి రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి గ్రామంలో స్కూలు ,కాలేజీల వద్ద యువకులు అల్లరి చిల్లరగా తిరగడానికి గమనించి యువకుల తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చి మందలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ యువత ఇటువంటి వ్యవహారాలలో ఎదుటివారికి ఇబ్బంది కలిగించే లాగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చదువుకునే పిల్లలు పోలీస్ వారికి కేసులలో ఉంటే వారి బంగారు భవిష్యత్తుకు ఆటంకాలు ఏర్పడతాయని భవిష్యత్తులో వారికి ఉద్యోగ అవకాశాలను కోల్పోతారని విదేశాలలో చదువుకోవాలన్న కేసులు అవరోధంగా ఉంటాయని,ఈ నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తుకు ముడిపడి ఉందని అన్నారు. మరొకసారి ఇటువంటి ఘటనలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలియజేశారు.

# ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని కృషి

## – ఎంపి నిధులు – కేంద్ర,రాష్ట్ర నిధులతో పలు పనులు

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఎంపి ల్యాడ్స్ నిధులు రూ. 2 కోట్ల తో జిల్లాలోని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. బుధవారం కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో దిశ సమావేశం అనంతరం పాత్రికేయులతో ఎంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని పలు పాఠశాలల్లో సైన్సు ల్యాబ్ లు,ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు ఎంపి ల్యాడ్స్ నిధులు 2 కోట్ల రూపాయలను వెచ్చించనున్నట్లు తెలిపారు. సిఎస్ ఆర్ నిధులు రూ.4 కోట్లతో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా తయారు చేయడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటిలో ఆధునిక కిచెన్,ఇతర ఆధునీకరణ పనులను రూ.13 కోట్లు సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేయడానికి ఆమోదం పొందామన్నారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గత 125 రోజుల్లో ఎంపిగా అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ఆయన పేర్కొంటూ వాటిని వివరించారు. వీటిలో ఏలూరులో వందేభారత్ రైలును స్టాప్ ను ఏర్పాటు చేశామన్నారు. జాబ్ మేళాలు నిర్వహించి ఇంతవరకు 566 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. పామాయిల్ రైతులను ఆదుకోవడం కోసం గిట్టుబాటు ధరను ప్రస్తుతం రూ.17వేల అందేలా కృషి చేశామని,వచ్చేనెల ఇది రూ.18 వేలకు పెరగనుందన్నారు.



నేషనల్ హైవే కు సంబంధించి ఉంగుటూరు, సీతారామపురం ప్రాంతాల్లో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా అందుకు పరిష్కార చర్యలు కోసం జాతీయ రహదారుల చైర్మన్ సంతోష్‌ను కలవడం జరిగిందన్నారు. బుట్టాయిగూడెం వద్ద రెండు వేల కోట్ల రూపాయలతో నావెల్ ప్రాజెక్టను ఏర్పాటు కానుందని,దీనిద్వారా 4 వేల నుండి 6 వేలు వరకు ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఏలూరు పార్లమెంట్ ప్రజల తమ ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా వారి ఆకాంక్షల మేరకు అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని ఎంపి మహేష్ కుమార్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు,జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్.సుబ్బారావు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వాండ్రం సర్పంచ్



ఉండి,మేజర్‌న్యూస్: పల్లె పండుగలలు పురస్కరించుకొని వాండ్రం గ్రామంలో 15 లక్షలు విలువైన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ సందర్భంగా వాండ్రం గ్రామ ప్రథమ పౌరుడు ప్రెసిడెంట్ దాసరి కృష్ణ కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం మాట్లాడుతూ కుటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పథంలో ముందు ఉందని ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పల్లె అభివృద్ధి చేస్తామని పల్లె గ్రామాల అభివృద్ధి దేశ అభివృద్ధిని ఆ నినాదంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజెపి కుటమీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాండ్రం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీహరి కృష్ణ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ మంత్రిగా ఉండడం మనందరి అదృష్టమని ప్రతి పల్లె అభివృద్ధి చెందుతుందని జనసేన నినాదం ప్రతి ఒక్క గ్రామం అభివృద్ధి అని ఈ సందర్భంగా తెలిపారు. బిజెపి గ్రామ అధ్యక్షులు లక్ష్మ నారాయణ,గ్రామ ఉపసర్పంచ్ శ్యామ్ స్వరూప్. మాజీ పంచాయతీ ప్రెసిడెంట్ ఏడంగి ఏసు జనసేన యూత్ సభ్యుడు సందక అశోక్ పంచాయతీ కార్యదర్శి పంచాయతీ సిబ్బంది మరి కొంతమంది కుటమి నాయకులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



భీమడోలు,మేజర్ న్యూస్: పాత అంబరుపేట గ్రామానికి చెందిన గాలి మహంకాళి రావు (50) ఒక సంవత్సరం క్రితం పక్షవాతానికి గురయ్యి వైద్యం చేయించుకు ంటున్న ట్లు, అతనికి బాగా మద్యం తాగే అలవాటు ఉన్నట్టు దానిపై అతను తీవ్ర మనోవేదనకు గురవుతూ ఈ నెల 21న సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడని పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు అతనిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పినట్లు అక్కడ వైద్యం పొందుతూ గడ్డిమందు ప్రభావం నుండి కోలుకోలేక 22వ తేదీ అర్ధరాత్రి చనిపోయినట్లు మృతుడి భార్య గాలి సిరివేణి ఇచ్చిన ఫిర్యాదు పై భీమడోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉల్లాస్ అక్షరాస్యతా కార్యక్రమానికి ఉత్సాహంగా నమోదు

**ఏలూరు,మేజర్ న్యూస్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఏలూరు జిల్లాలో నవంబర్ 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న 'ఉల్లాస్' అక్షరాస్యతా కార్యక్రమం నమోదు ప్రక్రియ జరుగుతుందని, వయోజన విద్య ఉప సంచాలకులు జి.సిహెచ్ ప్రభాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారి నేతృత్వంలో డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, ఐసిడిఎస్ పిడి కె.పద్మావతి, డిఇఒ ఎస్. అబ్రహం సహకారంతో ఉల్లాస్ అక్షరాస్యతా కార్యక్రమం నమోదు ప్రక్రియ లక్ష్య సాధన దిశగా ముందుకు దూసుకు పోతుందన్నారు.

ఏలూరు జిల్లాకు ఇవ్వబడిన 7,321 లక్ష్యం లో భాగంగా ఇంతవరకు 5,981 మందిని నమోదు చేయడం జరిగిందన్నారు. గురువారంకి మిగిలిన 1,340 మందిని నమోదు చేసి ఏలూరు జిల్లాకు కేటాయించిన 7,321 లక్ష్యాన్ని చేరుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# విద్యతో పాటు, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి : జిల్లా కలెక్టర్ నాగరాణి

**పోడూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పోడూరు మండలం కవిటం పీఎం శ్రీ పాఠశాలను (జిల్లా పరిషత్ పాఠశాల) బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను,తరగతి గదులను పరిశీలించి మధ్యాహ్న భోజనం అందరూ చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. మంచి పోషకాహాలతో కలిగిన ఆహారం భుజించినప్పుడే ఉత్సాహంగా ఉండడంతో పాటు చదువుపై ఏకాగ్రత ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పాఠశాల నందు ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజనాన్ని తప్పకుండా స్వీకరించాలన్నారు. సాంకేతిక విద్య, వ్యవసాయ విద్యలపై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని, పదో తరగతి అనంతరం ఏ ఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. మార్టేరులో వ్యవసాయ పరిశోధన కేంద్రం ఉందని మీకు తెలుసా అని ప్రశ్నించారు. పాలిటెక్నిక్ విద్యను అభ్యసించడం ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం రుచిగా ఉంటుందా, భవిష్యత్తులో మీరు ఏం



అవ్వాలనుకుంటున్నారు, ఉపాధ్యాయులు బాగా పాఠాలు చెబుతున్నారా తదితర ప్రశ్నలను అడగడం జరిగింది. విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే దేహదారుఢ్యంతోపాటు చదువులో కూడా రాణించగలరని తెలిపారు. పర్యటన సందర్భంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఎంఈఓ జీవీ సూర్యనారాయణ, తాసిల్దార్ ఎస్.ఎం ఫాజిల్, తదితరులు ఉన్నారు.

## అయోడిన్ లోపంతో వచ్చే వ్యాధుల పై అవగాహన



**ఏలూరు,మేజర్‌న్యూస్:** అయోడైజ్ ఉప్పును మాత్రమే వాడవలెనని, అయోడైజ్డ్ ఉప్పు వాడడం వలన మానసిక సమస్యలు, థైరాయిడ్ సమస్యలు రావని,పిల్లల మానసిక, తైరాయిడ్ సమస్యలకు దూరంగా వుంటారని, వారి మెదడు చురుకుగా పనిచెస్తుందని తెలిపారు. బుధవారం జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారిణి డా.శర్మిష్ట అయోడిన్ లోప నివారణ గోడ కరపత్రాలను ఆవిష్కరిస్తూ, చిన్న పిల్లలు ఎదుగుదలకు, చురుకుతనంగా వుండాలంటే అయోడైజ్డ్ ఉప్పును వాడవలెను. గర్భిణిలు తప్పకుండా అయోడైజ్డ్ వుప్పును వాడడం వలన పుట్టే పిల్లలు చురుకుగా బుద్ధిమాంద్యం లేకుండా పుట్టటానికి అవకాసం వుంది. అయోడిన్ లోపంతొ వున్నపిల్లలు అభ్యసనా సామర్థ్యాన్ని కోల్పోవడం తోపాటు మానసిక ఎదుగుదల లోపిస్తుందని వివరించారు.

## 25న వెంకన్నట్యాంక్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

ఏలూరు,మేజర్ న్యూస్: 25వ తేది శుక్రవారం ఏలూరు 1 వ పట్టణంలో గల వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ మరమత్తుల నిమిత్తం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపదల చేయబడునని ఎపిఇపిడి సిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.ఎం.అంబేద్కర్ తెలిపారు. ఈ సమయంలో వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ పరిధిలో గల కొత్తగూడెం సెంటర్, 7 కాలవులు సెంటర్, చాటపర్రు రోడ్, తూర్పు వీధి సాయి బాబా గుడి సెంటర్,తూర్పు వీధి గంగానమ్మ గుడి ఏరియా,ఫిల్ హౌస్ పేట, వివర్స్ కాలనీ,అరుందతి పేట,పడమర వీధి, దొంగల మండపం ఏరియా, కండకం రోడ్డు, సథరన్ స్ట్రీట్, శనగపప్పు బజార్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని వివరించారు.కనుక వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

## ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థితో కూటమి నేతల సమావేశం



**భీమవరం,మేజర్ న్యూస్:** స్థానిక గీతభవన్‌లో బుధవారం సాయంత్రం ఐదు గంటలకు ఉమ్మడి పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్షా సమావేశం జరిగింది. ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ చిరంజీవి భీమవర శాసనస భ్యులు పులపర్తి రామాంజనేయులు,పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు,ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు ,మాజీ మంత్రి పీతల సుజాత,రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి,ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గ భవాని,భీమవరం టిడిపి నియోజకవర్గ పరిశీలకులు దాసరి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఇంకా బిజెపి,జనసేన నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు క్లస్టర్ ఇంచార్జీలు,మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎమ్మెల్సీ ఓటర్ జాయినింగ్ కు అవలంభించిన విధానాల మీద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,భీమవరం నియోజకవర్గం పరిశీలకులు దాసరి ఆంజనేయులు ప్రసంగించారు.

# అయ్యప్ప స్వాములకు 55 రోజులు జరిగే భిక్ష ప్రారంభం



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక పేరయ్య కోనేరులోని రామకోటి మైదానం ప్రాంగణంలో సర్వ మాలధారణ స్వాములకు బుధవారం నుండి 55 రోజుల పాటు భిక్ష కార్యక్రమం ప్రారంభమైంది.
ముఖ్య అతిధులుగా బడేటి రాధాకృష్ణయ్య (చంటి),రెడ్డి అప్పల నాయుడు హాజరయ్యారు. స్థానిక పేరయ్య కోనేరులోని రామకోటి మైదానం ప్రాంగణం నందు బుధవారం సర్వ మాలధారణ స్వాములకు మండల రోజుల పాటు భిక్ష కార్యక్రమాన్ని అన్నపూర్ణ సహిత హరిహర పుత్ర అయ్యప్ప స్వామి అన్నదాన సమాజం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ భిక్ష కార్యక్రమం 23 నుండి డిసెంబర్ 16 వరకు సుమారు 55 రోజుల పాటు జరుగనుందని కమిటీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి),ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు హాజరై భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత అయ్యప్ప స్వామి వారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, లక్కీ కూపన్ తీసి, లక్కీ కూపన్ లో గెలుపొందిన ఆ స్వామినీ శాలువాతో సత్కరించిన అనంతరం భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏలూరులో పేరయ్య కోనేరులోని రామకోటి మైదానం ప్రాంగణంలో అన్నపూర్ణ సహిత హరిహర పుత్ర అయ్యప్ప స్వామి అన్నదాన సమాజం కమిటీ వారి ఆధ్వర్యంలో సర్వమాలధారణ స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత 2 సంవత్సరాలుగా కొట్టు మధు, కొట్టు మనోజ్ బృందం అన్నపూర్ణ సహిత హరిహర పుత్ర అయ్యప్ప స్వామి అన్నదాన సమాజం కమిటీ వారి ఆధ్వర్యంలో స్వాములకు ఉదయం వడై మధ్యాహ్నం భిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు నూకల రామకృష్ణ, అధ్యక్షులు కొట్టు మధు వెంకట రావు, ప్రధాన కార్యదర్శి సామర్ల కిరణ్ కుమార్, ప్రధాన కోశాధికారులు మద్దుల శ్రీనివాస్ గోపాల్, సహాయ కార్యదర్శి వీరమాచినేని చందు, సహాయ కోశాధికారులు కొట్టు మనోజ్,జగపతి మనోహరం స్వామి ఇతర కార్యవర్గ సభ్యులు వివిధ హెూదాల్లో ఉన్న జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి

**– సీఎం సహాయనిది చెక్కులు అందించిన ఎమ్మెల్యే బడేటి**

**ఏలూరు,మేజర్ న్యూస్:** పేదవారికి ఖరీదైన వైద్యసేవలు అందుబాటులో ఉండాలనే సదాలోచనతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లోనే ప్రజారోగ్య పరిరక్షణకు వివిధ రూపాల్లో విలువైన సేవలు అందించడం జరిగిందన్నారు. పేదవారి ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టగా ఏలూరు నియోజకవర్గంలో ఆయా కార్యక్రమాలు అమలు ఒక యజ్ఞంలా కొనసాగుతోంది. స్థానిక పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో 12,13,15 డివిజన్లకు చెందిన గాదంశెట్టి శ్రీలక్ష్మికి 75వేల రూపాయలు, కంచరపు దేవేంద్రరావుకు లక్షా 28వేల 285 రూపాయలు,ముక్కామల రాణికి లక్షా 62వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు పేదప్రజల ఆరోగ్య సంరక్షణకు చేపట్టిన చర్యలను వివరించారు. ముఖ్యంగా ఎన్టీఆర్



వైద్యసేవల ద్వారా వివిధ ఆసుపత్రులకు 13లక్షల రూపాయలను ఎల్‌వోసిల రూపంలో చెల్లించడం జరిగిందన్నారు. అలాగే 3లక్షల రూపాయలకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కుల రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో టిడిపి నగరాధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, కార్పొరేటర్ కర్రి శ్రీనివాసరావు, నాయకులు వంగలపూడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 25న నారాయణపురంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

**ఏలూరు,మేజర్ న్యూస్:** విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక, ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్., ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ శుక్రవారం ఉదయం10:30 గంటలకు,ఏలూరు డివిజన్ పరిధిలోని చేబ్రోలు సబ్ డివిజన్ కార్యాలయములో (నారాయణపురం సబ్ స్టేషన్ వద్ద,ఉంగుటూరు) విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడునని ఏపీ ఇపీడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ బుధవారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులందరూ ఈ అవకాశమును వినియోగించుకుని తమ సమస్యలకు పరిష్కారము పొంద వలసినదిగా ఆయన కోరారు. ఈ సమావేశమునకు కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రెస్సల్ ఫోరమ్ చైర్ పర్సన్ డా.బి.సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు మణి హాజరగుదురని తెలిపారు.

# వేగవంతంగా, పారదర్శకంగా ధాన్యం సేకరణ : ఆర్‌డిఓ



**భీమడోలు,మేజర్ న్యూస్:** భీమడోలు మండలంలో ధాన్యం సేకరణ కార్యక్రమం పారదర్శకంగా, వేగవంతంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్ కోరారు. భీమడోలు తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం వివిధ అంశాలపై ఆర్డీఓ వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఉషారాణి మాట్లాడుతూ మండలంలో సుమారు 13 వేల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు జరిగిందన్నారు. ధాన్యం సేకరణ కోసం రైతు సేవా కేంద్రాల వద్ద ఒక లక్ష 80 వేల గోనె సంచెలు సిద్ధం చేశామన్నారు. 34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరుగుతుందని అంచనా వేశామన్నారు. ఈ క్రమంలో ధాన్యం సేకరణకు భీమడోలు,గుండుగొలను,పూళ్ళ సొసైటీలతోపాటు అంబరు పేట కేంద్రంగా రైతు ఉత్పత్తి సంస్థ ఏజెంట్లుగా వ్యవహరించనున్నాయన్నారు. కార్యక్రమంలో మండల పరిధిలో గల 17 రైతు సేవా కేంద్రాలలో ధాన్యం ఉత్పత్తి జరిగే 14 రైతు సేవా కేంద్రాలు ధాన్యం సేకరణలో సహకరిస్తాయన్నారు. ధాన్యం సేకరణ కార్యక్రమం దీపావళి తర్వాత నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం ఆర్డిఓ మండలంలో రెవెన్యూ రీసర్వే గ్రామ సభల సందర్భంగా వచ్చిన వినతులు,పరిష్కారాలు,ప్రజల స్పందన గురించి భీమడోలు తహసిల్దార్ బి.రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల సర్వేయర్ ధర్మారావు భూముల గురించి చేసిన ఫీల్డ్ లైన్ సర్వే,మ్యూటేషన్ వివరాలను ఆర్డీవోకు తెలిపారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమారి, పౌరసరఫరాల సంస్థ డిప్యూటీ తహసిల్దార్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలు ఆవరణలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వితో కలిసి ఎంపీ మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అంది ంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఇందుకోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవా లన్నారు. పుట్టినరోజు వంటి కార్యక్రమాలలో మొక్కలను నాటడం ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, డిఆర్డిఏ పీడీ విజయరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ (దిశ) మొదటి సమావేశానికి విచ్చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు పూలమొక్కను అందించి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి స్వాగతం పలికారు.

# పేకాట శిబిరంపై పోలీసులు దాడి

**టీ.నర్సాపురం,మేజర్ న్యూస్:** అప్పలరాజు గూడెం శివారులో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. పేకాట అడుతున్న 14 మందిని అదుపులో తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1లక్ష 79 వేల 500 లు నగదు స్వాధీనం పరుచుకుని కేసు నమోదు చేసినట్లు టి.నర్సాపురం ఎస్సై జయ బాబు వివరించారు. 2 కార్లు,నాలుగు మోటర్ సైకిల్స్.సీజ్ చేసినట్లు తెలిపారు.

# మట్టితో అనుబంధం పెంచుకొనేలా వ్యవసాయ విద్య

**– విద్యార్థులు అభ్యసించాలని జిల్లా కలెక్టర్ నాగరాణి సూచన**



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పెనుమంట్ర మండలం మార్టేరు జిల్లా పరిషత్ హై స్కూల్ ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి రైతు ప్రధానమని, విద్యార్థులు మట్టితో అనుబంధం పెంచుకోవాలన్నారు. 10వ తరగతి తర్వాత ఏయే కోర్సులు అభ్యసించాలి అనే విషయాలను ఉపాధ్యాయులు ముందుగానే అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎంపీసీ చదివి ఇంజనీరింగ్ విద్యపై మక్కువ చూపకుండా, సాంకేతిక విద్య పాలిటెక్నిక్, వ్యవసాయ కోర్సులలో ప్రవేశించాలని సూచించారు. మార్టేరు వ్యవసాయ పరిశోధన సంస్థ ఉందని మీలో ఎంతమందికి తెలుసని ప్రశ్నించారు. విద్యార్థి దశ నుండి ఉన్నతంగా చదువుకోవడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు సొంతం అవుతుందని తెలిపారు. పాఠశాలను ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని ప్రతి ఒక్క విద్యార్థి స్వీకరించాలన్నారు. చదువుతోపాటు ఆటలు నందు కూడా దృష్టి సారించాలని తెలిపారు. ఈ పర్యటన సందర్భంలో పాఠశాల హెచ్ఎం సిహెచ్ చిన్న సూర్యనారా యణరెడ్డి,తాహసిల్దార్ రవికుమార్, తదితరులు ఉన్నారు.